సంపుటి - 5 సెప్టెంబర్-2021 సంచిక-3

# జీవస్వరం

ఆధ్యాత్మిక మాస పత్రిక


తండ్రి గారి సందేశం.......................................... 3

పట్టుదలతో ప్రార్థన.......................................... 6

శోధన.......................................... 8

బైబిల్ దర్శనం .......................................... 9

వేళాంకణి ఆరోగ్యమాత.......................................... 11

యేసు పలికిన మాటలు.......................................... 13

శుభవచనం బైబిల్ క్విజ్.......................................... 15

ఇంద్రధనుస్సు.......................................... 17

ఏంజెల్స్ కార్నర్.......................................... 18

యువస్పందన.......................................... 19

బైబిల్ దృశ్యమాలిక.......................................... 21


శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు.......................................... 23










**ముద్రణానుమతి**

**బిషప్ ప్రిన్స్ అంతోని గారు**

**ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు**

**సంపాదక వర్గం**

ఫాదర్ సిజో

సిస్టర్ హృదయ ASMI

Mr. M. సత్యం

Mrs. K. శ్రీలత

ఫాదర్ ప్రిన్స్

సిస్టర్ క్రిస్టీన CMC

Mr. J. లూర్దు స్వామి

**టైపింగ్ సహకారం** – D. ప్రిన్సి



**జీవస్వరం**
**బిషప్స్ హౌస్**
**మంచిర్యాల- 504 208**
**మంచిర్యాల జిల్లా**
**తెలంగాణ**

**Cell: 09398764408**

**Email ID - jeevaswarammagazineadb@gmail.com**

**Jeevaswaram**
**Bishop's House**
Mancherial - 504 208
Mancherial Dist
Telangana State

**దేవుని వాక్కు సజీవమును, చైతన్యవంతమునైనది. అది కత్తి రెండంచుల కంటె పదునైనది. జీవాత్మల సంయోగ స్థానము వరకును, కీళ్లు, మజ్జ కలియు వరకును, అది ఛేదించుకొని పోగలదు. మానవుల హృదయములందలి ఆశలను ఆలోచనలను అది వీక్షింపగలదు.**

**(హెబ్రీ 4,12)**

జూలై నెల
శుభవచనం బైబిల్ క్విజ్ విజేతలు

మొదటి బహుమతి
డి. మహేశ్వరి, బొక్కలగుట్ట
రెండవ బహుమతి
జి. సుగుణ, మందమర్రి
మూడవ బహుమతి
డి. స్వరూప, బెల్లంపల్లి

బహుమతులు విచారణ గురువుల ద్వారా అందజేయబడుతాయి

జూలై నెల
ఇంద్రధనుస్సు విజేతలు

మొదటి బహుమతి
వై. వివేక్, జెండా వెంకటాపూర్
రెండవ బహుమతి
కె. రితీష్, ఇంద్రవెల్లి
మూడవ బహుమతి
కె. రినిష్, ఇంద్రవెల్లి

బహుమతులు విచారణ గురువుల ద్వారా అందజేయబడుతాయి

# తండ్రి గారి సందేశం....



## హృదయ పరివర్తనం చెందుడు

**"కాలము సంపూర్ణమైనది. దేవుని రాజ్యము సమీపించినది. హృదయ పరివర్తనము చెంది, సువార్తను విశ్వసింపుడు" (మార్కు 1,15)**

**క్రీస్తు నాథుని యందు ప్రియ సహోదరీ సహోదరులారా!**

దైవరాజ్యములో ప్రవేశించాలంటే హృదయ పరివర్తనం చెంది సువార్తను విశ్వసించాలని యేసు ప్రభు పలుకుతున్నారు. హృదయ పరివర్తనం లేక మారు మనస్సు అంటే ఏమిటి? అని మనం ధ్యానిద్దాం.

పాత నిబంధనలో ఎక్కువగా ప్రవక్తలు ప్రజల నుండి కోరుకున్నది హృదయ పరివర్తనమే. బప్తిస్మమిచ్చు యోహాను హృదయ పరివర్తనం గురించి ప్రసంగించాడు. "పరలోక రాజ్యము సమీపించినది. మీరు హృదయ పరివర్తనం గురించి ప్రసంగించాడు. "పరలోక రాజ్యము సమీపించినది. మీరు హృదయ పరివర్తన చెందుడు" (మత్తయి 3,2) హృదయ పరివర్తనం అనే తెలుగు పదానికి గ్రీకు భాషలో ఉపయోగించిన పదం "మెతానోయితె" (Metanoete) ఈ గ్రీకు పదం "నూస్" (Nous) అనే పదం నుండి ఉద్భవించింది. ఈ పదానికి అర్థం 'మనస్సు'. అపుడు "మెతానోయితె" అనే పదానికి అర్థం మనస్సును మార్చుకోవడం లేక క్రొత్త మనస్సును పొందడం. తప్పు చేసి హృదయ పరివర్తనం పొందడం అంటే ఆ తప్పు నుండి దూరంగా తొలగిపోవడమే కాదు మంచిని చేయడం కూడా దానిలో భాగమే. హృదయ పరివర్తనం ఒక వ్యక్తిని సరికొత్త, మంచిదైన జీవన శైలిని పొందుకోవాలని ప్రేరేపిస్తుంది. మనం తప్పు దారిలో నడుస్తున్నామని తెలుసుకున్నట్లయితే, ఆ దారి నుండి ప్రక్కకు తొలగి మంచి దారిలో నడపడమే హృదయం పరివర్తన.

హృదయ పరివర్తనం అనే పదానికి హీబ్రూ భాషలో ఉపగించిన పదం "షుబ్" (Shub). హీబ్రు పదానికి అర్థం సొంత ఇంటికి తిరిగి రావడం. పాత నిబంధనలో ప్రవక్తలు "షుబ్" అనే ఈ పదం ఉపయోగించడం ద్వారా యిస్రాయేలు ప్రజలు తమ దేవుడైన యావే వద్దకు తిరిగి రావాలని కోరుకున్నారు. దేవుని ఆజ్ఞలకు వ్యతిరేకంగా జీవించి దేవునికి దూరమైన యిస్రాయేలు ప్రజలు తమ సొంత ఇంటికి అనగా దేవుని వద్దకు తిరిగి రావాలని ప్రవక్తలు బోధించారు. ఈ "తిరిగి రావడం" అనే పదంలో రెండు అర్థాలు ఉన్నాయి. మొదటిది, బాహ్యామైన తిరిగి రావడం. రెండవది, అంతర్గతమైన తిరిగి రావడం. బాహ్యామైన "తిరిగి రావడం"లో కన్నీరు కార్చడం, ఉపవాసం, బూడిదలో కూర్చోవడం, గోనె సంచి ధరించడం వంటివి ఉన్నాయి. అంతర్గతమైన "తిరిగి రావడం"లో "మెతానోయితె" అనే పదం నేర్పించే మనస్సు మార్చుకోవడం లేక సరికొత్త మనస్సును పొందడం ఉంది.

ఈ రెండు అర్థాలను యేసు ప్రభు తన ప్రసంగాల ద్వారా బోధించాడు. కానీ, రెండవ అర్థానికి

ఆయన అధిక ప్రాధాన్యం ఇచ్చాడు. బాహ్యమైన హృదయ పరివర్తనం (కన్నీరు కార్చడం, ఉపవాసం మొదలైనవి) అంతర్గతమైన పరివర్తనాన్ని ప్రతిసారీ ప్రతిఫలించ లేదు. అందుకనే బాహ్యమైన హృదయ పరవర్తన క్రియలను ఎక్కువగా ప్రోత్సహించడం లేదు. బప్తిస్మమిచ్చు యోహాను కూడా దీనినే బోధిస్తున్నాడు. సంపూర్ణమైన హృదయ పరివర్తనం అంటే పశ్చాత్తాపపడి ప్రభువు వద్దకు తిరిగి రావడం. దేవుడు మనలను ఎంతగానో ప్రేమిస్తున్నాడని తెలుసుకొని ఆ ప్రభువు ప్రేమ నుండి దూరంగా వెళ్ళామని గ్రహించడం హృదయ పరివర్తనలో మొదటి మెట్టు. హృదయ పరివర్తనం యొక్క లోతైన అర్థాన్ని యేసు ప్రభువు "తప్పిపోయిన గొఱ్ఱె", "పోగొట్టుకున్న నాణెం" మరియు "తప్పిపోయిన కుమారుడు" (లూకా 15) అనే ఉపమానాల ద్వారా వివరంగా బోధించాడు. తప్పిపోయిన కుమారుని కోసం ఎదురుచూస్తున్న తండ్రిలాగా మనం ఆయన వద్దకు తిరిగి రావాలని ఎదురు చూస్తున్నాడు.

దేవుని రాజ్యంలో ప్రవేశించాలంటే హృదయ పరివర్తనం తప్పని సరి అని యేసు బోధిస్తున్నాడు. అదే విధంగా సువార్తను విశ్వసించాలని ఆయన నేర్పిస్తున్నాడు. దేవుని వద్దకు తిరిగి రావాలంటే హృదయ పరివర్తనం చెంది సువార్తను విశ్వసించాలి.

హృదయ పరివర్తనం ఒక వ్యక్తి జీవితాన్ని సమూలంగా మార్చివేస్తుంది. దేవుని ప్రేమ కొరకు "సమస్తమును నష్టముగా" పరిగణించాడు పునీత పౌలుగారు (ఫిలిప్పీ 3,8). హృదయ పరివర్తనం ద్వారా ఒకరు "చిన్నబిడ్డల వలె" రూపొందింప బడుతారు (మత్తయి 18,3). అంతేకాక, సమస్తమును క్రీస్తు కొరకు త్యజిస్తారు (లూకా 14,33). క్లుప్తంగా, హృదయ పరివర్తనం మనలందరిని క్రీస్తునందు నూతన జీవితానికి నడిపిస్తుంది. ఈ క్రొత్త జీవితం మనం తీసుకునే ప్రతి నిర్ణయంలోను, మనం చేసే ప్రతి పనిలోను ప్రతిబింబిస్తుంది, ప్రతిబింబించాలి. హృదయ పరివర్తనం అంటే చీకటి నుండి వెలుగులోనికి, మరణం నుంచి జీవానికి, లోకం నుండి దేవుని వద్దకు చేసే ప్రయాణం. పునీత పౌలు గారి ప్రకారం హృదయ పరివర్తనం అంటే "నూతన సృష్టిగా" మారడం (2 కొరింతీ 5,17). ఒకరు క్రొత్త సృష్టిగా మారాలంటే అతడు "క్రీస్తు నందు" ఉండాలని పునీత పౌలుగారు మనకు నేర్పిస్తున్నారు 2 కొరింతీ 5,17). "మీ పూర్వ జీవితపు పాత స్వభావమును మార్చుకొనుడు. ఆ పూర్వపు జీవితము మోసకరమగు దుష్టవాంఛలచే భ్రష్టమైపోయినది. మీ మనస్తత్వమును నూతనత్వము గావించుకొనుడు. సత్యమైన నీతిని, పరిశుద్ధతను కలిగి దేవుని పోలికగా సృజింపబడిన క్రొత్త స్వభావమును ధరింపుడు" (ఎఫేసీ 4,22-24). ఈ విధమైన హృదయ పరివర్తనం ద్వారా మనం దేవుని రాజ్యంలో ప్రవేశించడానికి అర్హతను పొందుకుంటాము.

బాహ్యమైన హృదయ పరివర్తన క్రియలకు క్రైస్తవ విశ్వాస జీవితంలో విలువ ఉన్నప్పటికీ అంతర్గతమైన హృదయ పరివర్తనమే యేసుప్రభువు కోరుకునేది. యదార్థమైన పశ్చాత్తాపం లేకుండా ఉపవాసం ఉండడం వల్ల ఏమి లాభం? అందుకనే మారు మనస్సు పొంది మన తండ్రియైన దేవుని వద్దకు తిరిగి వద్దాం. ఆయన ప్రేమ నుండి దూరంగా వెళ్ళకుండా, ఆయన ప్రేమను అర్థం చేసుకొని ఆయన యందు జీవితాన్ని కొనసాగిద్దాం. దేవునికి తగిన బిడ్డలుగా ఈ లోకంలో జీవిద్దాం.

దేవుడు మనలందరిని దీవించును గాక! ఆమెన్.

**జీవము గలిగిన సజీవ దేవుని జీవస్వరం**
**మనలనందరిని జీవింపజేయును గాక. ఆమెన్.**

క్రీస్తు నందు మీ తండ్రి

**బిషప్ ప్రిన్స్ అంతోని**

ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు



# పట్టుదలతో ప్రార్థన

1. ఆయన దాహముగొనిన వారి దప్పిక తీర్చును. ఆకలి గొనిన వారికి మేలి వస్తువులు ఒసగును (కీర్తన 107,9).

2. మీరు వృద్ధులగు వరకు నేను మీకు దేవుడను. మీ తల నెరసినదాక నేను మిమ్ము మోయుదును. నేను మిమ్ము సృజించితిని, మిమ్ము భరింతును. నేను మిమ్ము మోయుదును, రక్షింతును (యెషయా 46,4).

3. ఏలయన, దేవునికి అసాధ్యమైనది ఏదియును లేదు (లూకా 1,37).

4. కనుక, బహుమానమును గెలుచుకొనుటకు నేను ధ్యేయము వంకకు సూటిగా పరుగిడుదును. పరలోక జీవితమునకై క్రీస్తు యేసు ద్వారా వచ్చు దేవుని పిలుపే ఆ బహుమానము (ఫిలిప్పీ 3,14).

5. దేవుడు తన వాగ్దానమును నిలుపుకొనును. కనుక మన నిరీక్షణను మనము దృఢముగ నిలిపియుంచు కొందము (హెబ్రీ 10,23).

6. కాని మీ సహనము విఫలముకాక, తుదివరకు మిమ్ము తీసుకొని పోవునట్లు చూచు కొనుడు. అపుడు మీరు ఏ కొరతయు లేక పరిపూర్ణులై సమగ్రతను పొందగలరు (యాకోబు 1,4).

7. మన విశ్వాసమునకు కారకుడు, పరిపూర్ణతను ఒసగు వాడైన, ఆ యేసుపై మన దృష్టిని నిలుపుదము. ఆయన తన ఎదుట ఉంచబడిన ఆనందము కొరకై అవమానములను లక్ష్యపెట్టక సిలువను మోసి ఇప్పుడు దేవుని సింహాసనమునకు కుడిప్రక్కన కూర్చుండి ఉన్నాడు (హెబ్రీ 12,2).

8. శోధనకు గురియైనను విశ్వాసము కోల్పోని వ్యక్తి ధన్యుడు. ఏలయన, పరీక్ష యందు అతడు ఉత్తీర్ణుడగుటతో అతనికి జీవ కిరీటము ప్రసాదింప బడును. అది తనను ప్రేమించు వారికి దేవుడు వాగ్దాన మొనర్చిన బహుమానము (యాకోబు 1,12).

9. కనుక, మనము సత్కార్యములు చేయుట యందు విసుగు చెందరాదు. ఏలయన, మనము అట్లు చేయుట యందు నిరాశ చెందకున్నచో, మన కృషి ఫలవంతమగు సమయము వచ్చును (గలతీ 6,9).

10. దేవుని సంకల్పమును నెరవేర్చి, ఆయన వాగ్దాన ఫలమును పొందుటకు మీరు ఓర్పు వహింపవలెను (హెబ్రీ 10,36).

11. కడ్డకడ వరకు నిలకడగా ఉన్న వాడే రక్షణ పొందగలడు (మత్తయి 24, 13).

12. మానవులకు సాధారణము కాని ఏ శోధనయు మీకు కలుగలేదు. ఏలయన, దేవుడు నమ్మదగినవాడు. మీ నిగ్రహ శక్తిని మించి మిమ్ము శోధింపబడునప్పుడు, దానిని సహింపగల శక్తిని మీకు ఒసగి, బయట పడు మార్గమును మీకు చూపును (1 కొరింతీ 10,13).

13. ఆయన మహిమాన్విత శక్తి వలన లభించెడి బలముతో మీరు బలవంతులు అయ్యెదరుగాక! అన్నిటిని సంతోషముతో కూడిన ఓర్పుతో సహించెదరు గాక! (కొలొస్సీ 1,11).

14. పుణ్య పురుషుని చాల ఆపదలు చుట్టుముట్టును. కాని ఆ విపత్తులన్నిటి నుండియు ప్రభువు అతనిని రక్షించును (కీర్తన 34,19).

15. మీ నిరీక్షణలో ఆనందింపుడు. కష్టములో ఓర్పు వహింపుడు. సర్వదా ప్రార్థింపుడు (రోమీ 12,12).

16. నా నామము నిమిత్తము మిమ్ము ఎల్లరు ద్వేషింతురు. కాని, చివరి వరకు సహించి నిలిచిన వాడే రక్షింపబడును (మత్తయి 10,22).

17. నీవు చేయనున్న కార్యములకు జాగ్రత్తగా సిద్ధముకమ్ము. అప్పుడు నీ పనులన్నింట నీకు విజయము సిద్ధించును (సామెతలు 4,26).

18. నిరీక్షణకు మూలమగు దేవుడు, ఆయన యందలి మీ విశ్వాసము ద్వారా మీకు సంపూర్ణమగు ఆనందమును, సమాధానమును కలిగించును గాక! పవిత్రాత్మ ప్రభావమున మీ నిరీక్షత సంపూర్ణమగును (రోమీ 15,26).

19. సోదరులారా! మేలు చేయుట యందు మీరు విసిగిపోరాదు (2 తెస్సలోని 3,13).

20. దేవుని యందలి ప్రేమ, క్రీస్తు చూపిన ఓర్పును మీకు కలుగునట్లు ప్రభువు మీ హృదయములను ప్రేరేపించును గాక! (2 తెస్సలోని 3,5).


21. నా యందు మీరును మీ యందు నా మాటలును నిలిచియున్నచో మీరు ఏమి కోరినను అది మీకు ఒసగబడును (యోహాను 15,7).

22. ప్రభువును సాయము అడుగ పొందు. నిరంతరము ఆయనను సేవింపుడు (1 రాజుల దినచర్య 16,11).

23. నీవు ప్రభువు కొరకు వేచియుండుము. ధైర్యము తెచ్చుకొనుము. గుండెదిటవు చేసికొనుము. నీవు ప్రభువు కొరకు నిరీక్షింపుము (కీర్తన 27,14).

24. ప్రియతమ సోదరులారా! దృఢముగా స్థిరముగా నిలబడుడు. ప్రభు కార్యములలో సర్వదా శ్రద్ధ చూపుడు. ఏలయన, ప్రభువు సేవలో మీరు చేయు ఎట్టి కార్యమైనను నిష్ప్రయోజనము కాదని మీకు తెలియునుగదా! (1 కొరింతీ 15,58).

25. ఆత్మ ప్రేరణను అనుసరించి అన్ని సమయము లందును, విజ్ఞాపనములతో ప్రార్థింపుడు. కనుకనే పట్టుదలతో మెలకువగా ఉండుడు. దైవ ప్రజలందరి కొరకై సదా ప్రార్థింపుడు (ఎఫెసీ 6,18).



# శోధన

**(గత సంచిక తరువాయి భాగం)**

చాలాసార్లు శోధనలు మనం వాక్యాన్ని అపార్థం చేసుకోవడం వల్ల వస్తాయి. ఇంకో విషయం ఏమిటంటే మనం బైబిల్ చదివుతుంటే సైతాను చాలా చురుకుగా ఉంటాడు. మనం బైబిల్ తెరవగానే అపవాది పారిపోతాడని దయచేసి నమ్మకండి. బైబిల్ చదవని క్రైస్తవులను, మోకరించని క్రైస్తవులను వాడు పట్టించుకోడు. మోకరించిన క్రైస్తవుల ప్రక్కనే వాడుంటాడు. గమనించండి. అందుకనే యేసు క్రీస్తు "గెత్సెమనిలో" అంతగా వేదనకు గురి అయ్యారు. అంతగా బాధపడ్డారు. ఎందుకంటే అపవాధి ఆయనను తొక్కివేయాలని ప్రయత్నించాడు. "పాషన్ ఆఫ్ ది క్రైస్ట్" లో ఆ దృశ్యాన్ని చాలా అద్భుతంగా చూపించారు. ఆయన ప్రార్థించడానికి వెళ్ళే సమయంలో పాము తలపై పాదంతో త్రొక్కుతూ వెళ్ళడాన్ని గమనించ వచ్చును. మీరు వాక్యాన్ని భక్తిశ్రద్ధలతో చదువుతున్నప్పుడు, ప్రార్థిస్తున్నప్పుడు సైతాను మీ భుజం పైనే కూర్చొని ఆ వాక్యానికి తప్పుడు అర్థం మీ చెవిలో చెబుతుంటాడు. ఈ రోజుల్లో టీవీలో యూట్యూబ్‌లో ఎన్నో తప్పుడు బోధనలు ప్రసారమవుతున్నాయి. అన్ని చూడకండి, అపవాధి వలలో పడిపోతారు. యేసు ప్రభు అద్భుతంగా "వాక్యం" ద్వారానే అపవాధిని అణచగలిగారు. ఎవరైతే వాక్యాన్ని సరిగ్గా అర్థం చేసుకోగలుగుతారో, ఎవరైతే వాక్యాన్ని సరిగ్గా విభజించగలుగుతారో వారే ఇలాంటి శోధనలను ఎదుర్కోగలుగుతారు. దేవుని వాక్యాన్ని ఒకదాన్ని పట్టుకొని చూస్తే సత్యం దొరకదు. ఒక వాక్యాన్ని ఇంకొక వాక్యంతో పోల్చుకొని చూడాలి. అందుకనే అపవాధి యేసు ప్రభును వాక్యం ద్వారా శోధించినప్పుడు "ఓహో! నీ కలా అర్థం అయిందా"


ఇంకోచోట ఇలా రాయబడి ఉన్నది అంటాడు. దయచేసి ఆ సన్నివేశాన్ని గమనించండి. బైబిల్ చదివే సమయంలో  చాలా భయభక్తులతో చదవాలి. ఒక వాక్యాన్ని, ఇంకోక చోట రాయబడిన వాక్యంతో పోల్చి చూసుకొని అర్థం చేసుకోవాలి. అంటే బైబులును గూర్చిన సమూలాగ్రహ అవగాహన మనకుండాలి. శోధన చాలా "కుయుక్తి"గా ఉంటుంది. ఎంత కుయుక్తిగా ఉంటుందంటే, మనం గుర్తించలేనంతగా! చాలా సార్లు మనం విపరీతమైన కష్టాల్లో ఉంటాం. ఆకస్మత్తుగా ఒక అవకాశం వస్తుంది. "అబ్బ! దేవుడు పంపించాడు" అనుకుంటాం. కాని దేవుడు పంపించే మార్గాలు ఎప్పుడూ వాక్యానికి విరుద్ధంగా ఉండవు. దేవుని నడిపింపు ఎప్పుడూ వాక్యానికి విరుద్ధంగా ఉండదు. గుర్తు పెట్టుకోండి. వాక్యంలో ఉన్న సత్యానికి విరుద్ధంగా, వాక్యంలో ఉన్న విలువలకు, ప్రమాణాలకు విరుద్ధంగా దేవుని నడిపింపు ఉండదు. ఒకవేళ ఉంటే అది దేవుడు చెప్పిన మాట కానేకాదు. పరిశుద్ధాత్మ దేవుడు మనలను నడిపించడానికి వచ్చాడు. ఆయనను గూర్చి మాట్లాడుతూ యేసు ప్రభు "ఆయన వచ్చినప్పుడు అనగా సత్య స్వరూపి అయిన ఆత్మ వచ్చినప్పుడు, ఆయన తనంతటంట తానే ఏమియు బోధింపడు". నేను చెప్పిన వాటిని తీసుకొని మిమ్ముల్ని బలపర్చి సర్వ సత్యంలోకి నడిపిస్తాడు. అని అన్నాడు.

**(తరువాయి భాగం వచ్చే సంచికలో)**

లూర్థుస్వామి, బెల్లంపల్లి

## ధ్యాన కేంద్ర నిర్మాణము కొరకు ప్రార్థన

ప్రభువా, నీ నామ మహిమ కొరకు మరియు ఆదిలాబాద్ గురుపీఠంలో సువార్త వ్యాప్తి కొరకు నిర్మించబడుతున్న ధ్యానకేంద్రాన్ని ఆశీర్వదించండి. ఎటువంటి ఆటంకములు లేకుండా దానిని సకాలంలో పూర్తి చేయుటకు తద్వారా మీ సువార్తను ప్రకటించుటకు మాకు అనుగ్రహం దయచేయమని ప్రార్థించుచున్నాము. ఆమెన్.





## దైవరాజ్య విస్తరణము, శిష్యులు
## మత్తయి 13,53-16,12

ఈ భాగంలో చాలా అంశాలు ఉన్నాయి. ఈ సందర్భఎఋఎ కూడ క్రీస్తు బోధిస్తాడు. అద్భుతాలు చేస్తాడు. అయితే ఇక్కడ ప్రధానాంశం దైవరాజ్యం వ్యాప్తి చెందడం. ఇక్కడ క్రీస్తు పాలస్తీనా దేశాన్ని దాటిపోయి అన్యజాతుల దేశమైన తూరు, సీదోను మండలాల్లోకి వెళ్తాడు. ఇంకా అతడు ఈ సందర్భంలో శిష్యులకు బోధించి వారి విశ్వాసాన్ని బలపరచాడు. ఈ భాగంలో ఆరు ప్రధానాంశాలు ఉన్నాయి. వాటిని క్రమంగా పరిశీలిద్దాం.

**1. నజరేతులో నిరాదరణ :** ప్రభువు తన స్వగ్రామమమైన నజరేతుకు వెళ్ళగా అక్కడి ప్రజలు అతన్ని నిరాకరించారు. ఈ నిరాకరణ తర్వాత భవిష్యత్తులో యూదులు క్రీస్తుని నిరాకరిస్తారని సూచిస్తుంది. నజరేతు ప్రజలకు విశ్వాసం లోపించింది. మన జీవితంలో కూడ విశ్వాసం చాలినంతగా ఉండదు. క్రైస్తవ సమాజాల్లో ఇది ఎప్పుడూ పెద్ద సమస్యే.

**2. యోహాను శిరచ్ఛేదం :** క్రూర నియంతయైన హేరోదు యోహానుని చంపించాడు. యోహాను తన బోధతోను, మరణంతో కూడ క్రీస్తుకు సాక్ష్యం పలికాడు. అతని ప్రాణత్యాగం క్రీస్తు ప్రాణత్యాగానికి సూచనంగా ఉంటుంది. యోహాను జీవితం ఓ ప్రవచనంలాంటిది. ఆ ప్రవచనం తర్వాత క్రీస్తు జీవితంలో కూడ నెరవేరుతుంది.

**3. ఐదువేల మందికి ఆహారం :** ఈ భాగంలో క్రీస్తు జనసమూహానికి ఆహారం పెట్టిన సందర్భాలు రెండు ఉన్నాయి. ఇవి క్రీస్తు ప్రభువుకు ప్రజల పట్లగల అపార


కరుణను తెలియజేస్తాయి. ఇంకా, ఈ అద్భుతాలు రాబోయే దివ్య సత్ప్రసాదాన్ని గూడ సూచిస్తాయి.

**4. నీటిపై నడక – ఈ భాగంలోని ముఖ్య సంఘటన పేతురు నీటిపై నడవడం:** ఇది మత్తయి సువిశేషానికి ప్రత్యేకం. పేతురు క్రీస్తుని నమ్మినంతసేపు సరస్సులోని నీటిపై బాగానే నడిచాడు. కాని తన విశ్వాసం చలించగానే మునిగిపోయాడు. ప్రభువు అతన్ని "అల్పవిశ్వాసి" అని పిల్చాడు. ఈ పదం మత్తయి సువార్తకి ప్రత్యేకం. పేతురుకి క్రీస్తు పట్ల కొంత విశ్వాసం ఉంది. కాని చాలినంత నమ్మకంలేదు. కనుక గాలి బలంగా వీచినపుడు నిలువలేక మునిగిపోయాడు. నేడు మన సమస్య కూడ ఇదే. మన విశ్వాసాన్ని పెంచమని మనం ప్రభువుని అడగాలి. ఇది ప్రధానంగా విశ్వాస పరీక్షను తెలియజేసే ఘట్టం. ఇంకా ఈ సంఘటనలోని పడవ తిరుసభను కూడ సూచిస్తుంది. తిరుసభ ఆపదలో ఉంటే ప్రభువు చూస్తూ ఊరుకోడు. దాన్ని కాపాడ్డానికి వెంటనే వస్తాడు.

**5. పూర్వుల సంప్రదాయం :** యూదులు బాహ్య శుద్ధిని ఘనంగా ఎంచారు. ప్రతిదానికీ కాళ్ళూ చేతులూ కడుగుకోవడం వారి అలవాటు. కాని క్రీస్తు హృదయ శుద్ధీ ముఖ్యమని చెప్పాడు. మన హృదయంలో నిర్మలమైన కోరికలుంటే మనం నిర్మలమైన పనులు చేస్తాం. హృదయంలో చెడు కోరికలుంటే మన పనులు కూడ చెడ్డవి అవుతాయి. దొంగతనం, వ్యభిచారం మొదలైనవి మొదట కోరికలుగా ఉండి తర్వాత క్రియలౌతాయి. మనం ఈ దుష్టవాంఛలను తొలగించుకొని హృదయాన్ని నిర్మలం చేసుకోవాలి. క్రీస్తుకి హృదయ శుద్ధి ముఖ్యం.

**6. కననీయ స్త్రీ విశ్వాసం :** క్రీస్తు తన జీవితకాలంలో యూదులకు పాలస్తీనా దేశానికి పరిమితమయ్యాడు. ఉత్థానం తర్వాత శిష్యులు అన్యజాతులకు కూడ క్రీస్తుని బోధిస్తారు. కాని కొన్ని సందర్భాలలో అతడు అన్యజాతులు వసించే తూరు, సీదోను ప్రాంతాలకు వెళ్ళాడు. అక్కడ ఓ అన్యజాతి మహిళ తన కుమార్తెకు ఆరోగ్యం ప్రసాదించమని క్రీస్తుని అర్థించింది. ప్రభువు ఇక్కడ యూదులను ఇంటిలోని పసిబిడ్డలతోను, అన్యజాతి వారిని ఇంటిలోని కుక్కలతోను పోల్చాడు. ఐనా ఆమె బాధపడలేదు. యూదులతో పాటు అన్యజాతి వారికి కూడ సాయంచేయమని అర్థించింది. ప్రభువు ఆమె విశ్వాసాన్ని మెచ్చుకొని ఆమె కోరికను మన్నించాడు.

**సశేషం....**





## వేళాంకణి ఆరోగ్యమాత మరియతల్లి వెలసిన పుణ్యక్షేత్రం

భారతదేశంలోని తమిళనాడు రాష్ట్రంలో నాగపట్టణం సమీపంలో బంగాళాఖాతం సముద్రం తీరాన వేళాంకణి గ్రామం ఉంది. ఇక్కడ మేరిమాత ఆరోగ్యమాతగా గౌరవింపబడుతున్న గొప్ప పుణ్యక్షేత్రం (బసిలికా) వెలిసింది. వేళాంకణి మేరిమాత పుణ్యక్షేత్ర పుట్టు పుర్వోత్తరాలు సూచించే చరిత్రాత్మక అంశాలు అంతగా తెలీవు. కాని దేవమాత 16 లేక 17వ శతాబ్దాల్లో రెండుసార్లు ఇక్కడ దర్శన మిచ్చినట్లుగా పారంపర్యంగా చెప్పుబడుతుంది.

**మొదటి దర్శనం :** ఒక పిల్లవాడు ప్రతిరోజు ఒక కుండ నిండ పాలు నింపుకుని పొలాల బాటగుండా కాలినడకన నాగపట్టణంలో ఉన్న తమ ఆసామి ఇంటికి తీసుకు పోతుండేవాడు. ఒక రోజు ఎండ తీవ్రతకు అలసి మార్గం మధ్యన గల ఒక చిన్న చెరువు ఒడ్డున పెద్ద మఱ్ఱిచెట్టు నీడన పడుకుని కాస్త కునుకు తీశాడు. ఆ చెరువే ఇప్పటికి 'మేరిమాత కొలను'గా పిలువ బడుతోంది. ఇది ప్రస్తుత పెద్ద దేవాలయ వెనుక భాగాన కొద్ది ఫర్లాంగుల దూరంలోనే ఉంది.

నిద్రపోతున్న ఆ పిల్లవానికి ఎవరో పిలుస్తున్నట్లు మధురస్వరం విన్పించింది. దిగ్గున లేచి చూడగా ఒక స్త్రీ ఒక అందమైన బాలుని ఎత్తుకుని కన్పించింది. తన బాబుకు కొరకు కొద్దిగా పాలు ఇమ్మని అడిగింది. పాలు తక్కువ పడితే యజమానితో మాటపడాల్సి వస్తుందని సందేహించాడు. కాని ఆ తల్లి ప్రాధేయ పూర్వకంగా అడగడంతో కొద్ది పాలను ఇచ్చాడు. పిమ్మట కుండను తలపై పెట్టుకొని వేగమైన నడకతో వెళ్లి యజమానునికి అందించాడు. యాజమాని ఆ పాలకుండను ఇంట్లో వంటశాలలో పెట్టి పాలను కుండనిండా తేనందుకు గొల్లపిల్లవానిని చీవాట్లు


పెట్టసాగాడు. పిల్లవాడు భయంతో వణకుతూ ఏదో చెప్పబోతున్నాడు. ఇంతలో యజమాని భార్య పెద్ద అరపులతో ఇంటి వెలుపలకు వచ్చింది. కుండలోని పాలు పొంగి పొర్లుతూ ఇల్లంతా నిండి కాలువలా పారుతుందని ఆమె చెప్పింది. ఇరుగు పొరుగు అంతా అక్కడ గుమికూడి ఆ అద్భుతాన్ని చూశారు.

యజమాని ప్రాధేయపూర్వకంగా ఆ పిల్లవాన్ని ఏం జరిగిందో చెప్పమనగా అతడు తాను పొందిన దర్శన వృత్తాంతం తెలిపాడు.

**రెండవ దర్శనం :** ఒక తల్లికి ఒక కుంటిపిల్లవాడు ఉండేవాడు. అతనిని ఒక చెట్టు క్రింద కూర్చోబెట్టి బాటసార్లకు మజ్జిగ అమ్మడానికి పురమాయించి పోతుండేది. ఆ చెట్టు వేళాంకణికి దగ్గరలో మంచి కూడలిలో ఉండేది. ఒక రోజు ఆ కుంటి బాలునికి ఒక స్త్రీ ఒక దివ్య బాలుని ఎత్తుకొని దర్శనమిచ్చింది. తన బాబుకు కొద్దిగ మజ్జిగ ఇమ్మని అడిగింది. అతడు అలవోకగా మజ్జిగ గ్లాసును అందించాడు. పిమ్మట ఆ తల్లి వెళ్లబోతూ "నీవు లేచి నడువు" అని దీవించింది. ఆ పిల్లవాడు లేచి లేడిపిల్లలా గంతులు వేశాడు. తన చంకలోని ఊత కర్రలను విసరివేశాడు. ఆ తల్లీ ఆ పిల్లవానితో ఈ జరిగిన వృత్తాంతాన్ని నాగపట్టణంలోని ఒక కతోలిక క్రైస్తవునికి తెలిపి తాను దర్శన మిచ్చిన ఈ ప్రదేశంలో ఒక దేవాలయం నిర్మింప వలసిందిగా చెప్పమంది. కతోలికుడైన ఫ్రాన్సీసు నడుంబిగించి తన అనుచరులతో వేళాంకణిలో ఒక చిన్న గుడి నిర్మించాడు.

**నావికుల దేవాలయం :** 17వ శతాబ్దంలో పోర్చుగీసు వర్తక నౌక ఒకటి చైనాలోని మకావొ రేవు పట్నంలో బయలుదేరి శ్రీలంకలోని సిలోను రేవు పట్టణముకు పోతుండగా సముద్రంలో భయంకర తుఫాను చెలరేగింది. నౌకలోకి నీరు చేరి నౌక మునిగిపోయే స్థితికి చేరింది. ఆ నౌకలోని నావికులందరు కతోలికులు. మరియతల్లి మధ్యవర్తిత్వం వేడుకుని యేసు ప్రభుని ప్రార్థించారు.

కొద్దిసేపటిలో నావ సురక్షితంగా వేళాంకణి తీరం చేరింది. దగ్గరలో దేవాలయం కనిపించింది. ఒక ప్రదేశంలో ఆ తల్లి నిలబడి అక్కడ నావికులు కట్టించాల్సిన దేవాలయం ఉండాలన్నట్లు సైగచేసి అంతర్థానమైంది. అదే స్థలంలో 24 అడుగులు పొడవు 12 అడుగుల వెడల్పుతో అందమైన గుడిని పోర్చుగీసు నావికులు కట్టించారు. గుడిలో ఉన్న మరియతల్లి స్వరూపాన్నే ఇప్పటి పెద్ద దేవాలయంలో ప్రతిష్ఠించారు. కొంతకాలం తర్వాత ఆ నావికులు బైబిలు దృశ్యాల్ని చూపే అద్దం పలకల్ని చైనా నుండి తీసుకువచ్చి ఈ దేవాలయ పీఠం మీద అలంకరింజేశారు. అవి అలాగే ఇప్పటికీ ఉన్నాయి.





# యేసు పలికిన మాటలు

## "అది నా కేమి? నీకేమి?"

**యోహాను 2:4**

కానా పల్లె వివాహ సమయంలో మరియు తన సిలువ మరణ సమయంలో మరియతల్లిని యేసు ప్రభు "స్త్రీ" అని సంబోధించటం ద్వారా రక్షణ చరిత్రలో ఆమె పొందిన ఉన్నత స్థానం గురించి మనకు తెలియజేస్తున్నారు.

కానా పల్లెలో జరిగిన వివాహంలో ద్రాక్షారసం తక్కువ పడటం విషయంలో మరియమ్మ యేసు ప్రభుకు విన్నవిస్తుంది. వాస్తవానికి ఆయన ఇచ్చిన సమాధానాన్ని మనం రెండు భాగాలుగా విభజిస్తే మొదటిది ప్రశ్న, ("స్త్రీ! అది నా కేమి? నీకేమి?") రెండవది ఆయన వివరణ ("నా గడియ ఇంకను రాలేదు"). ప్రస్తుతానికి మనం యేసు ప్రభు ఈ విషయంలో ఏం చేశాడనే దాని గురించి ధ్యానిద్దాం!

**"అది నీ కేమి నాకేమి?"** – ఈ మాటలు ఎదుటి వారిని ప్రశ్నించడాన్ని లేక వారు అడిగిన దానిని కాదనడాన్ని సూచిస్తుంది. అంతేకాక, సంభాషించే ఇద్దరు వ్యక్తుల మధ్యగల సంబంధానికి సంబంధించినది ఈ ప్రశ్న. ఒక రకంగా ఇదే విధమైన ప్రశ్నను అపవిత్రాత్మ యేసు ప్రభును అడిగింది, "నజరేతు నివాసియగు యేసు! మాతో నీకేమి పని?" (మార్కు 1:24) ఈ ప్రశ్న యేసు ప్రభుకు అపవిత్రాత్మకు ఉన్న శతృత్వాన్ని వ్యక్తం చేస్తుంది. ఇద్దరు వ్యక్తుల మధ్య ఉన్న సంబంధాన్ని కాదని వ్యతిరేకించే భావంతో పాత నిబంధన గ్రంథంలో ఈ ప్రశ్న మనకు చాలా సార్లు కన్పిస్తుంది. (న్యాయాధిపతులు 11,12; 2 సమూవేలు 16,10; 2 రాజులు 3,13. చదవండి, ఇక్కడ గ్రీకు భాషలో "అది నీ కేమి నాకేమి?" అని ఉంటుంది) పైన చెప్పబడిన విధంగా మనం అర్థం చేసుకుంటే,

మరియతల్లి కోరిన విన్నపాన్ని నెరవేర్చడానికి యేసు ప్రభు అంత సముఖంగా లేరు అని, అంతేకాక ఆమె నుండి దూరంగా ఉండటానికి ప్రయత్నించారు అని మనకు అనిపిస్తుంది.

కానాపల్లి పెళ్లి విషయంలో మరియతల్లి జోక్యాన్ని యేసు ప్రభు ఇష్టపడడం లేదని మనం భావించవచ్చు. యేసు ప్రభు తన తల్లిని కించపరుస్తున్నాడు అని మనం అనుకోవచ్చు. కానీ, ఇవేవి మరియతల్లి పట్టించుకోవడం లేదు. యేసు ప్రభు ఇచ్చిన జవాబును ఆమెకు జరిగిన అవమానంగా ఆమె అనుకోవడం లేదు. యేసు ప్రభుతో ఆమె వాదనకు దిగలేదు. ఆమె సేవకులతో మాత్రం "ఆయన చెప్పినట్లు చేయుడు" అన్నది. అలాగైతే "అది నాకేమి? నీకేమి?" అన్న మాటకు యధార్థమైన అర్థం ఏమిటి?

మరియ తల్లిని "స్త్రీ" యేసుప్రభు అని సంబోధించటం ద్వారా రక్షణ చరిత్రలో మరియల్లి ప్రాధాన్యతను తెలియజేస్తుందని గత సంచికలో మనం ధ్యానించాం. అలాగైతే "అది నాకేమి? నీకేమి?" అన్న ఈ మాటను రక్షణ చరిత్ర నేపథ్యంలోనే మనం అర్థం చేసుకోవాలి. "అది నాకేమి? నీకేమి?" అని పలకడం ద్వారా, ఈ అద్భుతం తరువాత జరుగబోయే పరిణామాలను యేసుప్రభు గుర్తు చేస్తున్నాడు. ఈ అద్భుతం చేయడం ద్వారా యేసు ప్రభు తన బహిరంగ జీవితాన్ని ప్రారంభించబోతున్నాడు. యేసుప్రభు తన సిలువ మరణానికి (గడియ) దగ్గరవుతున్నారు. యేసుప్రభు తన సిలువ మార్గాన్ని ఇక్కడి నుండి ఆరంభించబోతున్నారు. తన తల్లి తన సిలువ మార్గంలో తన వెంటే ఉంటుందని యేసు ప్రభుకు తెలుసు. మరియ తల్లి ఈ లోతైన అర్థాన్ని అర్థం చేసుకుందో లేదో మనకు తెలియదు. కాని, ఇవేవి పట్టించుకోకుండా తన కుమారునిపై పూర్తి నమ్మకంతో "ఆయన చెప్పినట్లు చేయుడు" అని సేవకులకు చెప్పింది. ఈ విషయం వచ్చే సంచికలో "నా గడియ ఇంకను రాలేదు" గూర్చి ధ్యానించేటప్పుడు మనకు అర్థం అవుతుంది.

మరియ తల్లిలాగే మనం యేసుప్రభు దగ్గరికి వెళ్ళి ఏమి అడిగినా ఆయన అడిగే ప్రశ్న ఇదే "అది నాకేమి? నీకేమి?" యేసు ప్రభువును సిలువ మార్గంలో వెంబడించిన మరియతల్లి లాగే మనం కూడా క్రీస్తు శ్రమలలో పాలుపంచుకోవడానికి సిద్ధంగా ఉన్నామా? దేవుడు మన జీవితంలో అద్భుతాలు చేసినా చేయకపోయినా, మన ప్రార్థనకు ఫలితం దక్కకపోయినా క్రీస్తు శ్రమలలో పాలుపంచుకోవడానికి మనం సంసిద్ధులము అయినప్పుడు నిజమైన, యదార్థమైన క్రైస్తవులం అవుతాం.

అందరు అనుకున్నట్లే యేసు ప్రభు మరియతల్లిని అవమానించాడని మనం భావిద్దాం. తన తల్లి జోక్యాన్ని ఆయన ఇష్టపడడం లేదని మనం అనుకుందాం. "అది నాకేమి? నీకేమి?" అని అడిగేటంతగా అవమానించాడని మనం అనుకుందాం. అయినా కూడ ఇతరుల కష్టాల ముందు, బాధల ముందు, సమస్యల మందు తన అవమానాన్ని మరియ తల్లి అసలే పట్టించుకోవడం లేదు. మరి మనం ఇతరుల కష్టాలకు ఏ విధంగా ప్రతిస్పందించాలి.

నా ఆత్మభిమానం కంటే ఎదుటివాడి కన్నీటికి, బాధకు ఎక్కువ విలువ ఉందని మనం అర్థం చేసుకున్నప్పుడే అద్భుతాలు జరుగుతాయని ఈ సంఘటన రుజువు చేస్తుంది.

దేవుడు మనలందరిని దీవించును గాక ! ఆమెన్.

# శుభవచనం బైబిల్ క్విజ్

**యెషయా గ్రంథము 1 - 22 అధ్యాయాలు**

పేరు ..........................ఇంటి పేరు......................విచారణ ............................

**I. క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి** ఫోన్ నెంబర్................................

1) దావీదు వంశపురాజు తాళపు చెవిని అతడు తన ............................. మీద తాల్చునట్లు చేయుదును.

2) ఈ మూడు రాజ్యములును ప్రపంచమంతటికిని ........................................ నుండును.

3) దేవుడు నాకు .............................. నేను అతనిని నమ్మి .............................. విడనాడుదును.

4) ......................................................... జాగ్రత్తగా పాటించును.

5) మనకొక...............................జన్మించెను. మనమొక...................................... బడసితిమి.

6) నేను నా ........................................................... జయింతును.

7) ఇస్రాయేలునకు ............................................... ప్రభువు అగ్నియగును.

8) సిరియా రాజధాని ...................................................... .

9) ...................................... ఆదుకొనుడు ........................................ న్యాయము చేయుడు.

10) ప్రభువు మాత్రమే ........................................................

11) ........................................... పవిత్ర దేవుడైన ప్రభువు మీదనే వారు నిజముగా ఆధారపడుదురు.

12) ఆ మొద్దు నుండి మరల ............................................. చిగురించును.

13) దేవుని ఆత్మ అతనిపై నిల్చును. అది ................................, ............................ ఒసగు ఆత్మ.

14) ప్రభువు .......................................................... వచ్చుచున్నది.

15) మీరు మీ రక్షణ ....................................................... విస్మరించితిరి.

16) వారు ................................................. ప్రభువు వసించు సియోను కొండకు వత్తురు.

17) అతడు ప్రభువు ఆజ్ఞాపించిట్లే పాదరక్షలు విడిచి ............................................. నడిచెను.

18) అతని ........................................ గుడారమై పగలు ప్రజలను ఎండ పొడ నుండి కాపాడును.

19) తమ్ము తాను ........................... గాను, ............................... ఎంచుకొను వారు శాపగ్రస్తులు.

20) రెజీను ..................................................... అధిపతి.

21) అతని వాక్కు..................................................... దండించును.

22) ప్రభువు ............................................... కడుపార అన్నము పెట్టును.

23) ప్రభువు మాకు ....................................................... నున్నాడు.

24) అయోగ్యమైన ............................................ నాకిక అక్కరలేదు.


25) ఇస్రాయేలు జనులు సర్వశక్తి మంతుడైన ........................................................ ద్రాక్షతోట.

**శుభవచనం బైబిల్ క్విజ్ జవాబు పత్రాన్ని విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలో గానీ అక్టోబరు నెల 25వ తేదీలోపు మాకు పంపించాలి.**

**వచ్చే నెల పాఠ్యాంశం: యెషయా గ్రంథము 23 – 44 అధ్యాయాలు**

# ఇంద్రధనుస్సు

"అతడు తన కుటుంబములోని వారందరును దేవుని యందు భక్తి శ్రద్ధలు కలిగి యుండిరి. అతడు పేదసాదలకు దానధర్మములు చేయుచు సదా దేవుని ప్రార్థించుచుండెను" (అపోస్తులుల 10,2). ప్రార్థన, దానధర్మముతో ప్రతి కుటుంబం, నజరేతులోని తిరుకుటుంబముగా మారవచ్చని తెలిపే ఈ చిత్రాన్ని రంగులమయం చేద్దాం.




**పేరు:....................................వయస్సు........తరగతి........స్థలం................**

**సూచన :**

1. కేవలం 15 సంIIల లోపు పిల్లలే ఈ పోటీలో పాల్గొనాలి.
2. రంగులు నింపిన చిత్రాన్ని మీ విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలోగానీ అక్టోబరు నెల 25వ తేదీలోపు మాకు పంపించాలి.



# "పిల్లలూ! యేసయ్య మిమ్ములను పిలుస్తున్నాడు"

**ప్రియమైన చిన్ని బిడ్డలారా!**

ఈ నెలలో మనం మరియతల్లి జన్మదినోత్సవమును కొనియాడాము. లూకా 1,39వ వాక్యము చదివితే గర్భవతియైన ఎలిశబేతమ్మను దర్శించే మరియతల్లిని మనం చూస్తున్నాము. "ఆమె జెకర్యా ఇంటిలో ప్రవేశించి ఎలిశబేతమ్మకు వందన వచనము పలికెను. ఆ శుభ వచనములు ఎలిశబేతమ్మ చెవిని పడగనే ఆమె గర్భమందలి శిశువు గంతులు వేసెను. ఆమె పవిత్రాత్మచే పరిపూర్ణురాలాయెను" (లూకా 1,40-41).

మరియతల్లి ఉనికి, అదే విధంగా ఆమె పలికిన వందన వచనములు ఎలిశబేతమ్మను మాత్రం కాదు సంతోషపరచినది ఆమె గర్భమందలి శిశువును కూడా ఆనందపరచింది. బాధాకరమైన గర్భధారణ కాలంలో ఉన్న ఎలిశబేతమ్మను సంతోషముతో నింపినది మరియతల్లి సాన్నిధ్యమే. ఆమె మాటలు ఆనందపు మాటలుగా మారినాయి. దేవమాత ప్రార్థనలో "మా సంతోషము యొక్క కారణమా" అని మరియతల్లిని మనం సంబోధించడానికి కారణము ఇదే.

ప్రియమైన చిన్న బిడ్డలారా మీ మాటలు, మీ ఉనికి మీతో కలిసి ఉన్న వారికి సంతోషాన్ని, ఆనందాన్ని ఇస్తునట్లయితే మీరు ఈ లోకములో మరియతల్లి పాత్రను పోషిస్తున్నారు. మరియతల్లిని గుర్తుచేసుకుంటున్న ఈ నెలలో ఇతరుల జీవితాలను ఆనందముతో నింపి మరియతల్లి పాత్రను మనం పోషిద్దాం.



# పరిశుద్ధ జీవితమును జీవించుట ఏలా?

యవ్వన దశలో చెడు అలవాట్ల సాధించడం లోను కాకుండ పరిశుద్ధ జీవితము జీవించడం సాధించడం కల అని అనుకుంటున్నారా? లోకం దాని అత్యంతమైన వినోదములతో ఆనందములతో వ్యామోహపరచినపుడు లోక ఆశలలో పడకుండా జీవించడం ఎలా? ఈ ప్రశ్నకు జవాబును కీర్తన 119, 9లో చూడవచ్చు. "యువకుడు విశుద్ధ జీవితము ఎట్టు గడుపును? నీ ఆజ్ఞలను పాటించుట వలననే" (కీర్తన 119,9).

దేవుని ఆజ్ఞలను చదివిన వారు, ఆలకించు వారు, దానిని పట్టించుకోనకుండ దేవుని ఆజ్ఞలను పాటించడంలో విఫలమైతే అటువంటి వారు పరిశుద్ధ జీవితము జీవింపలేరు. దేవుని ఆజ్ఞలను పాటించాలంటే మనం చేయవలసిన కొన్ని కార్యములను గూర్చి కీర్తనకారుడు తెలియజేస్తున్నారు. దేవుని ఆజ్ఞలను తెలుసుకోవడమే పరిశుద్ధ జీవితము జీవించడానికి ప్రయత్నిస్తున్న ప్రతివారికి మొదటి అడుగు. దేవుని ఎరుగడంలో పరిశుద్ధ జీవితం తోడ్పడుతుంది. ప్రభువు ధర్మశాస్త్రమును ఆనందముతో చదువుచూ, రేయింబవళ్లు దానిని ధ్యానించువాడు ధన్యుడు అని కీర్తన గ్రంథములో మనం చూస్తున్నాము (కీర్తన 1,2). అతడు ఏటి ఒడ్డున నాటగా సకాలమున పండ్లనిచ్చుచు, ఆకులు వాడిపోని చెట్టువంటివాడు. అతడు తాను చేపట్టిన కార్యములన్నిటను విజయమును బడయును (కీర్తన 1,3). యవ్వనదశలో ఒకడు కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవలసి ఉంటుంది.

అటువంటి సందర్భములో ప్రాపంచిక జ్ఞానము వెంట పడకుండా, దేవుని ఆజ్ఞానుసారంగా నిర్ణయాలు తీసుకోవడం యువకులను విజయ తీరానికి తీసుకు వెళుతుంది.

యవ్వనస్తుడు పరిశుద్ధంగా తన జీవితమును గడపాలంటే నిర్దిష్టముగా దేవుని మీద ఆధారపడి జీవించాలి. కీర్తన కారుడు తన జీవితమును పరిశీలించినపుడు చేసిన ప్రార్థన చాలా సార్థికమైనది. “దేవా! నీవే నా దిక్కు, నా నమ్మిక. యౌవనము నుండియు నేను నిన్ను ఆశ్రయించితిని” (కీర్తన 71,5). మన జీవితములో ప్రతి క్షణము దేవుని ప్రణాళికను అంగీకరిస్తూ జీవించాలి.

ప్రియ యువకులారా! పరిశుద్ధ జీవితము జీవించడానికి మూడు ముఖ్యమైన అంశాలు పాటించాలి.

1. దేవుని వాక్యమును ప్రతి నిత్యం చదవాలి.
2. దేవుని ఆజ్ఞలను తు.చ తప్పకుండా పాటించాలి.
3. దేవుని మీద ఆదారపడి జీవించాలి.

కావున, పై మూడు ముఖ్యమైన అంశాలు తు.చ తప్పకుండా పాటించి పరిశుద్ధ జీవితము గడుపుతూ దేవునికి ప్రియమైన బిడ్డలుగా జీవిద్దాం.

## శుభవచనం బైబిల్ క్విజ్‌లో పాల్గొనే వారందరికి శుభవార్త


2021 జనవరి నెల నుండి క్రొత్త సిరీస్‌ను ప్రారంభించాము.
మే, జూన్ నెలలలో మాసపత్రిక ప్రచురింపబడలేదు.


1. ప్రతి నెల అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి నుండి నెల చివరిలో లాటరీ తీసి దానిలో విజేతలకు బహుమతులు ఇవ్వబడుతాయి.
2. ప్రతి నెల క్రమం తప్పకుండా అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి పేరు మరియు మార్కులు వ్రాసి ఉంచుతాము. ఇలా అన్ని నెలలు క్రమం తప్పకుండా అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి నుండి సంవత్సరం చివరిలో లాటరీ తీసి దానిలో విజేతలకు బహుమతులు ఇవ్వబడుతాయి. మొదటి బహుమతి రూ॥ 10,000/–లు, రెండవ బహుమతి రూ॥ 8,000/–లు, మూడవ బహుమతి రూ. 6,000/– సంవత్సరములోని అన్ని పరీక్షలలో పాల్గొన్నవారికి ప్రోత్సహక బహుమతులు ఇవ్వబడుతాయి.

**మీరు ఈ గొప్ప అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాము.**

# బైబిల్ దృశ్యమాలిక


అయితే ముందు సంవత్సరాల పంటను కాపాడితే కరువులో ఉపయోగించవచ్చు. ఆ బాధ్యత మీరు ఎవరికైనా ఇవ్వండి
నీకు కావలసిన వారిని పనిలో ఉంచుకో. దేవుడు నిన్ను కాపాడతాడు
రాజముద్రిక అధికారం తప్ప అన్ని అధికారాలు నీకు ఇస్తున్నాను. ఈనాటి నుండి నీవు "సాఫేనాతు-పానెయాహు" అని పిలువబడతావు
!!


యోసేపు-ఫరో చక్రవర్తి
ప్రతినిధిగా నియమించబడ్డాడు
రాజ ప్రతినిధి
యోసేపు వస్తున్నారు
అందరు
నమస్కరించండి


అన్నలు యోసేపును
బానిసగా అమ్మారు. దేవుడు
అతన్ని పాలించే వానిగా చేశాడు.

# శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు

**సీరాపుత్రుడైన యేసు జ్ఞానగ్రంథము 26-51 అధ్యాయాలు**

1) పగ, కోపము (27,30)

2) నేనును నీ స్నేహితుడనే (37,1)

3) వినయవంతుని (32,10)

4) కరుణతో, మహాదృష్టవంతుడైనట్లే (36,23)

5) దేవుని వాక్కు (42,15)

6) పరిపూర్ణ (45,8)

7) విజ్ఞానమునకు (51,16)

8) దైవభీతికి (27,3)

9) దేవునాజ్ఞలను (28,7)

10) సర్వోన్నతుడైన ప్రభువు, విశ్వసింప (34,6)

11) ఆరోగ్యము (38,18)

12) సంతోషము (40,14)

13) సృష్టికర్తను (43,11)

14) ధాన్యబలి (45,14)

15) సృజించినది (39,16)

16) సత్కీర్తి (41,13)

17) కంటి, పెరాసగల (31,13)

18) స్వాతంత్ర్యము (33,26)

19) పాపము (35,3)

20) మహాత్ముల (43,13)

21) అబద్ధములాడ, దొంగ (46,15)

22) ప్రభువును (50,22)

23) శాంతిని (47,16)

24) కుమారుని (30,1)

25) భార్య (26,25)

**వచ్చే నెల పాఠ్యాంశం: యెషయా గ్రంథము 23-44 అధ్యాయాలు**

# శుభాకాంక్షలు అందించండి



**జన్మదినం, వివాహము, వివాహ వార్షికోత్సవ, విచారణ పండుగలను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేయాలనుకునేవారికి ఇదొక సదావకాశం. మీరు మీ ఫోటోను, ప్రచురించవలసిన వార్తను పంపించినట్లయితే మేము మీ తరుపున ఈ మాసపత్రికలో శుభాకాంక్షలు ప్రచురిస్తాము.**

బ్లాక్ & వైట్ ఫుల్ పేజీ రూ. 1000/–

బ్లాక్ & వైట్ ఆఫ్ పేజీ రూ. 500/–

బ్లాక్ & వైట్ క్వాటర్ పేజీ రూ. 250/–

ఈ సదావకాశమును వినియోగించుకొని మీ కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలియజేయండి.

**వివరాలకు సంప్రదించండి**

9440874028

**రచయితలారా, గమనించండి ! వెంటనే రచనలు పంపండి!**

ఆధ్యాత్మిక స్ఫూర్తినిచ్చే రచనలు, కథానికలు, కవితలు, పిల్లల కథలు, మన విశ్వాసం గురించిన వివిధ అంశాలపై సామాజిక స్ఫూర్తినిచ్చే రచనలు వెంటనే పంపండి. **మీ రచనలు ప్రతినెల 12వ తేదిలోగా చేరాలి.** అలస్యంగా వచ్చే రచనలు పరిశీలింపబడవు.

**వివరాలకు సంప్రదించండి**

9398764408

**ఈ పత్రికను పొందాలనుకునే వారు మీ వివరాలు, అడ్రస్ మాకు పంపించండి**

**వార్షిక చందా 120 రూ॥లు**

**మా అడ్రస్**

**జీవస్వరం**

బిషప్స్ హౌస్, మంచిర్యాల – 504 208

మంచిర్యాల జిల్లా, తెలంగాణ

Cell : 9398764408, e-mail : jeevaswarammagazineadb@gmail.com